


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

ఆదివారం | 10 ఆగస్టు 2025

పేజీలు 8




## మోడీ - అమిత్‌షా తొత్తులుగా ఎన్నికల కమీషన్



■ రాష్ట్రంలో సుపరిపాలన ఎక్కడ అంతా అప్పుల పాలు

■ కర్నూలు జిల్లాలో సిపిఐ 24వ మహాసభలు ■ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** మోడీ–అమిత్‌సా దొంగ ఓట్లను రాసుకుంటున్నారని ఎన్నికల కమీషన్ వారికి తొత్తులుగా మారిపోయిందని, రాష్ట్రంలో సుపరిపాలన లేదని అంతా అప్పులపాలేనని, ప్రభుత్వం మారినా పాలన మారలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. శనివారం కర్నూలు జిల్లా సిపిఐ 24వ మహాసభల సందర్భంగా పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ సర్కిల్‌లో కామ్రేడ్ సలాంఖాన్ ప్రాంగణంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

2లో

## పొంగిపొర్లిన వాగులు...

● నీటమునిగిన పంటలు.!



ఇనగండ్లలో నీటిమునిగిన పత్తిపంట

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో భారీగా వర్షపాతం నమోదు అయిందనీ అధికారులు తెలిపారు. మండలంలో శుక్ర,శని వారాలలో వర్షాలు కురిశాయి.భారీ వర్షాలకు వాగులు పొంగి, పంటలునీట మునిగాయి.ఖరీఫ్ సీజన్ లోసాగు చేసిన రైతుల పంటలు వర్షంలేక వాడూబారిన పరిస్థితులు నిన్నటి వరకు మండలం లో కనిపించాయి. వర్షంకోసం రైతులు కొని గ్రా మాల్లో పందు గలుచేసి వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్న రైతులకు సమృద్ధిగా వర్షం రావడంతో రైతులు గోతు వర్షపు నీటితో తడిపి ఊపిరి పోసిన ట్లాయింది.నిన్నకురిసిన వర్షం57.6ఎం ఎం వర్షపాతం నమోదైయిదని,ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు ఇదే ఎక్కువ శాతం వర్షమని అధికారులు పేర్కొన్నారు.



వర్షాలకు పొంగిన బెళగల్ వాగు



నీటమునిగిన ఉల్లిపంట

## ఆదివాసీలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

● గిరిజన విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలి ● కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఆదివాసీ సమాజం తమ అభ్యున్నతిని సాధించుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ ఏడాది ఆగస్టు 9న ఐక్యరాజ్య సమితి తీర్మాణం ప్రకారం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజనుల హక్కులు, సంస్కృతి, సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.



గిరిజన విద్యార్థినీలను సత్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్

2లో

## గిరిజన అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేయడంతో పాటు వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. 2లో

## ఉరుకుంద డిసిలకు శ్రావణమాస గండం..!

- 2024లో ఒకరు బలి.. మరోమారు ఇదే సమయంలో డిసిపై వేటు
- డిసిలకు సవాలుగా మారిన పూజారులు..?
- అభివృద్ధి ఆంక్షించే వారిపైనే ఇలా ఎందుకు జరుగుతుంది..!!

2లో





## ఓం నమో శ్రీ రాఘవేంద్రాయ.. రక్షమాం

● సప్తరాత్రోత్సవాల్లో వైభవంగా శాకోత్సవం

● శ్రీ రాఘవేంద్రులకు టీటీడీ పట్టు వస్త్రాలు సమర్పణ

● టీటీడీ సీఓకు ఘణస్వాగతం పలికిన శ్రీ మఠం పీఠాదిపతులు

● మూల బృందావనానికి, మూలా రాములకు విశేష పూజలు

2లో

**మంత్రాలయం, ( ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి) :** శ్రీ మఠం భక్త పారవశ్యంలో పులకించింది.. ఓం నమో రాఘవేంద్రాయ అనే మంత్రోచ్చారణతో రోమాం అంటూ భక్తి భావనలతో భక్తులు మొక్కలు తీర్చుకున్నారు . శ్రీ రాఘవేంద్ర స్వాముల 354వ సప్తరాత్రోత్వాల్లో బాగంగా శ్రీ మఠం పీఠాధిపతులు ముందుగా శ్రీ మూలారాములకు విశేష పూజలు చేపట్టారు.అనంతరం శ్రీ రాఘవేంద్రుల స్వామి నిజబృందావనానికి పంచామృతాభిషేకం, పుష్ప అలకంరణ గావించి మహా మంగళహారలినిచ్చారు. తిరుమల , తిరుపలి దేవాస్థానం సిఓ రామకృష్ణ టిటిడి దేవాస్థానం నుండి పట్టువస్త్రలతో మంత్రాలయం చేరుకోగా వారిని శ్రీ మఠం మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు.

# మోడీ-అమిత్‌షా తొత్తులుగా ఎన్నికల కమీషన్



(మొదటిపేజి తరువాయి..) ముందుగా జిల్లా పరిషత్ నుండి పాతబస్టాండ్ వరకు మహా ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ నాయకులు చదువుల రామయ్య, బీజీ మాదన్న, బాల నాగన్న, పుప్పాలదొడ్డి వెంకటేశ్వర్లు, నక్కి రామన్నతో పాటు జిల్లా నలుమూలల నుండి అమరవీరుల స్తూపం నుండి తీసుకు వచ్చిన జాత పతాకాలను నాయకులకు అందచేశారు. అనంతరం భహిరంగ సభనుద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో కొంతమంది దౌర్జన్యంగా ఓటు వేయనీయకుండా రిగ్గింగ్ చేసేవారని వాటికి వ్యతిరేకంగా సిపిఐ పలు ఆందోళనలు చేసిందన్నారు. కానీ నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఈవీఎంల పేరుతో దొంగ ఓట్లు వేసుకుంటుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ ఆరు నెలలు సర్వే చేయిస్తే బెంగళూరు మహానగరంలో దొంగ ఓట్లు వేసినట్లు బహిర్గతమైందన్నారు. గతంలో ఎన్నికల కమీషనర్‌గా పనిచేసిన టీఎన్ శేషన్ అంటే ఎంపిలు, ఎమ్మెల్యేలు, సిఎంలకు కూడా భయం పుట్టేదని నేడు ఎన్నికల కమీషన్ బిజెపికి లాలూచీ పడి అమ్ముడుపోయి పనిచేస్తున్నారని విమర్శించారు. 11ఏళ్ల బిజెపి పాలనలో దేశ ప్రజలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13నెలలైనా తిరుమల ప్రసాదంలో కల్తీపై ఏమి చేశారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందని చెబుతున్న చంద్రబాబు ఎక్కడ సుపరిపాలన సాగుతుందని ప్రశ్నించారు. డబ్బులు ఇవ్వనిదే ఏ పనులు జరగడం లేదన్నారు. ఎమ్మెల్యేలు కూడా డబ్బులు లేకుండా పని చేయడం లేదన్నారు. ఇదేనా సుపరిపాలన అని ప్రశ్నించారు. సూపర్‌సిక్స్ కచ్చితంగా అమలు చేయాలని పేదలకు పట్టణాల్లో 2సెంట్లు, గ్రామాల్లో 3సెంట్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర మహాసభల అనంతరం పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. డిసెంబరు 26న ఖమ్మంలో శతవార్షికోత్సవాలు నిర్వహించబోతున్నామని దేశంలో వందేళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు ఒకటి కాంగ్రెస్ అయితే రెండవది సిపిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, ఆవుల శేఖర్, లెనిన్ బాబు, జిల్లా మాజీ కార్యదర్శి భీమలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఓం నమో శ్రీ రాఘవేంద్రాయ.. రక్షమాం

(మొదటిపేజి తరువాయి..) శ్రీ మఠం పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు. వారిని స్వాముల వారి నిజబృందావనం ద ర్శనం చేయించి పల, పుష్ప, మంత్రాక్షతలు అందించి శేసవస్త్రం కప్పి ఆశీర్వదించారు. వివిద కళా బృందాలు శ్రీ మఠంలో సంకీర్తనలు, నృత్యాలు, ప్రవచనాలు అందించారు. నేడు పూర్వారాధనకు శ్రీ మఠం ముస్తాబు అవుతుంది. సోమవారం మద్యారాధనలో విశేష పంచామృతాభిషేకంలో భక్తులు శ్రీ మఠం పట్టనట్లుగా విచ్చెని అభిషేకంను చూసి తరించడం ఏటా భక్తులకు చుడముచ్చటగా ఉంటుంది అనేదానిలో అతిసయోక్తి లేదు..శ్రీ మఠంలో శాఖాహారాలు అన్ని ముస్తాబుగా ఉంచేసి శాకోత్సవాన్ని కనులవిందుగా భక్తులకు కనువిందుగావించింది. ములా రాములు ఉత్సవ విగ్రహాన్ని పుష్కరిణి నందు శ్రీ మఠం పీఠాదిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు తెప్పోత్సవం నిర్వహించారు. ఉత్సవ రాయలు వారిని వివిద కూరగాయలు, ఆకుకూరలు, దుంపటు, పండ్లుతో అలంకరించి భక్తులకు కనువిందు గావించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్లు శ్రీనివాసరావు, వెంకటేష్ జోష్, సురేష్ కొల్హాపురి, ఏఏఓ మాదవ శెట్టి , అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహామూర్తి, అడిషనల్ పిఆర్ఓ వ్యాసరాజాచార్, ద్వారపాలక ఆనంద, ఎల్‌పి స్వామి, ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉరుకుంద డిసిలకు శ్రావణమాస గండం..!!

**కౌతాళం ( ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి) :** ఉరుకుంద ఈరన్న స్వాముల వారు అంటే భయం ఎంత ఉంటుందో .. నమ్మికొలిచి మొక్కులు తీర్చుకున్న వారికి అభయం కూడా అలానే అందిస్తారని భక్తుల నమ్మిన గురుదేవుడు.. అలాంటి ఆలయం కర్ణాటక, తెలంగాణ, మన కర్నూలు జిల్లా నుండి ప్రతి సోమ, గురు, అమవాస్య పర్వదినాన భక్తులు తమ మొక్కలను తీర్చుకోవడానికి వారధి కడతారు.. అలాంటి భయం, అభయం అందించే ఆలయం అభివృద్ధి కోరి వచ్చే అధికారులకు మాత్ర శ్రీ ఉరుకుంద ఈరన్న స్వాముల అశీస్సులు కలిసి రాలేదనే అర్థం అవుతుంది గత రెండు ప్రీవనమాసాల్లో జరిగిన డిసిల (ఆలయ డిప్యూటి కమీషనర్‌లు) బదిలీలు చూస్తే..డిసిల పీఠానికి శ్రావనమాస గండం కొట్టోచ్చినట్లు కనిపిస్తుంది.. దీనంతటికి ప్రదాన కారణం అయితే లేకపోలేదన్నది ఆ గ్రామంలోని ఏ పార్టీ రాజకీయ నాయకులను అడిగినా ఇట్లే చెప్పేస్తారు .. ఇందులో విధుల్లో ఉన్న పూజారుల ఆదాయానికి గండి పడుతుందని అధికారులు తీసుకునే నిర్ణయాలు సరిపోకనే రాజకీయ నేతలకు లేనిపోని చాడీలు చెప్పి బలి చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. 2024 ఏడాదికి ముందు హెచ్‌వై వెంకటేష్ ఈరన్న స్వామికి వచ్చే ఆదాయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని తెలుస్తుంది.. భక్తులకు హుండిలో కానుకలు వెయ్యాలనే నిబంధనతో పూజారుల హారతి పల్లెంపై నిఘా నేత్రాలు ఉంచిన పాపానికి ఇలా బదిలీ చేయించారని పూజారులు అపవాదను మూట గట్టుకున్నారు. ఇది 2024 శ్రావణమాసం ఘటన కాగా మరో మారు అదే సమయం వచ్చిది డిసి పీఠం కదలడానికి ఇక్కడ కూడా ప్రదానంగా పూజారుల సమస్యనే మంకు వచ్చినా ఇటీవల ఓ పూజారి మరణం నిన్నటి దినం బదిలీ అయిన డిసి విజయరామరాజుపై నెట్టే యత్నాలు కొనసాగాయని తెలుస్తుంది.. కానీ అలా కాకుండా దానిని ఆలయ పరిసరాల్లో ఉన్న 76 ఎకరాల భూమిలో దుకాణాలు వేయించే విషయంలో మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపిలో ఉన్న వర్గ విభేదాలకు ప్రస్తుత డిసి విజయరాజుపై బదిలీ వేటు పడిందని తెలస్తుంది..

అక్కడ పార్టీ సమన్వయకర్త మాదవరం రాఘవేంద్రరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి, కౌతాళం మండల టిడిపి నాయకులు ఉలిగయ్య లతో కలిపి టిడిపి మూడు కుంపట్లు విజయరాజుకు బదిలీకి కుంపట్లు రాజేశాయా అంటే అవుననే సమాదానం వ్యక్తం అవుతుంది.. కలికాలంలో కలిదేవుని నాటకంలో దేవతలు ఎంత అనేదానికి తార్కానంగా ఉరుకుంద ఈరన్న ఆలయం అభివృద్ధి ఆకాంక్షించే అధికారులు బలికావడం ఏంటనేది భక్తులను సంకట పరిస్థితుల్లోకి నెడుతుంది.. కూటమి పాలన వచ్చిన 14 నెలల్లో ఇద్దరు అదికారులు బదిలీలు కావడంతో అక్కడ రాజకీయాలు నడిపే పూజారులపైన, రాజకీయ నేతలపైన ప్రజలు పెదవి విరుస్తున్నారు.

ప్లేటు కలెక్షన్ ముంచేస్తున్నాయి.. రాజకీయ నేతలకు ముడుపులు

ఉరుకుంద ఈరన్న దేవాలయంలో ఉన్న అర్చకులకు లక్షల్లో జీతాలు ఉన్నా హారతి పల్లెంలో నిత్యం వచ్చె సొమ్ములతో కుబేరులగా మారుతున్న అర్చకులు ఇద్దరు, ముగ్గురు పనిలో బాగంగా హారతి పల్లెలు వద్దన్న అధికారులపై రాజకీయ నాయకులకు లక్షల్లో ముడుపులు చెల్లించి బదిలీ అనే జపాన్ని భుజానికి ఎత్తుకుంటున్నారు.నెలకు కోట్ల రూపాయలు హుండి ఆదాయంగా వస్తుంటే అది జీర్ణించుకోలేక హరతి పల్లెపై ఆంక్షలు విదించిన అదికారులను వారి అక్రమ సంపాదనతో సంపాదించిన డబ్బును ఎర చూపి రాజకీయ నాయకులతో బదలీ చేయించడం పరపాటిగా మార్చుకున్నారు అన్నది ఉరుకుంద ఈరన్న భక్తుల ఆరోపణ ..

నెలకు 4 నుండి ఆరు కోట్ల చేరిన హుండీ ఆదాయం పూజారుల కన్ను కుట్టినట్లు అయ్యిందనే విమర్శలు చేస్తున్నారు భక్తులు .. ఇటీవలనే స్వామి వారి ఉత్సవాలకు అనుగుణంగా ఆలయానికి ఓ కర్ణాటక భక్తుడు కోటిన్నరతో పుష్కరిణి నిర్మాణం చేపట్టడానికి భూమిపూజలకు సన్నాహాలు చేపడుతున్న సమయంలో ఆలయ డిప్యూటి కమీషనర్ విజయరాజుల బదీలిపై ఆ భక్తుడు ఆదోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది.

**ఫెవికల్ వీరుడుదే రాజ్యం ..**

ఉరుకుంద ఈరన్న దేవాలయంలో కోడుమూరు ప్రాంతానికి చెందిన ఓ చిన్న ఉద్యోగి కార్యాలయంలో తిష్టవేసి కూర్చోని అంతా వెనకుండా అధికారులపై కపట నాటకాలు చేపడుతున్నారు. ఆ ఫెవికల్ వీరుడు ఆలయ పూజారులకు ఎంత చెబితే అంతనే.. ఇక రానున్న అధికారిణి గతంలో ఇక్కడ విధులు నిర్వహణ చేపట్టినట్లు తెలుస్తుంది. ఆ అధికారిణి రాక కోసం ఆ ఫెవికల్ వీరుడు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారని సమాచారం.. వారితో అయితే అన్ని చక్కబెట్టి దేవుని సొమ్ములకు కల్లెం వేద్దాం అని కంటికిరెప్ప మూయకుండా ఎదురు చూస్తున్నారని అక్కడి సిబ్బంది గుసగుసలు ఆడుకోవండం విడ్డూరండా ఉంది.

# కన్నుల పండుగగా క్షేత్ర గుడి ఆంజనేయ స్వామి రథోత్సవం



**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలంలోని క్షేత్ర గుడి ఆంజనేయ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రావణ మాసం మూడవ శనివారం స్వామి వారికి పల్లకిసేవ, బిందె సేవలతో పాటు కర్ణాటక,ఆంధ్ర భక్తుల మధ్య రథోత్సవం కన్నుల పండుగగా సాగింది. స్వామి వారిని దర్శించుకువడానికి భక్తులు అశేషంగా హాజరు అయ్యారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్నదాన సౌకర్యాలు ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి,అర్చకులు సీతారామ స్వామి లు నిర్వహించారు. కార్యక్రమంలో హాలహర్వి గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



(మొదటిపేజి తరువాయి..) తాను గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా రెండున్నరేళ్లు, పంచాయతీరాజ్ కమీషనర్‌గా ఒకటిన్నర ఏడాది పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. తాండాలను పంచాయతీలుగా మార్చి స్వయం పాలన కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. 2018-19లో చిన్న తాండాలలో కూడా సిసిరోడ్లు వేసి రోడ్లు లేని 29గ్రామాలలో 14గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేశామని, మిగిలిన 15గ్రామాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని వివరించారు. కర్నూలు జిల్లా ఈ ఏడాది రూ. 120కోట్లతో సిసి రోడ్ల పనుల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. 10వ తరగతిలో జిల్లా మొత్తం 86శాతం ఉత్తీర్ణత సాధించగా, గిరిజన సంక్షేమ పాఠశాలలు 94శాతం సాధించాయని గర్వంగా చెప్పారు. విద్యార్థులు ఉన్నత చదువులు చేసి మంచి స్థాయిలో నిలవాలని సూచించారు. సాంఘీక సంక్షేమ వసతి గృహాలకు రూ. 8కోట్లతో మరమత్తులు, కొత్త వంట సామాగ్రి అందచేసినట్లు తెలిపారు. అట్రాసిటీ చట్టం కింద రూ. 4కోట్ల పరిహారం, బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించామన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ మాట్లాడుతూ 500కిపైగా ఎస్‌టి జనాభా ఉన్న తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చినట్లు తెలిపారు. ఫ్లోరైడ్ సమస్య ఉన్న గ్రామాల్లో ఆర్‌ఓఆర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పల్లెక్రాంతి పథకంలో ఎస్‌టిలకు 100శాతం సబ్సీడీతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు సమస్యలు వివరించగా కలెక్టర్, ఎమ్మెల్యే పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గిరిజన పాఠశాలల్లో 10వ తరగతిలో మెరిసిన విద్యార్థులకు, గిరిజనాభ్యున్నతికి కృషి చేసిన నాయకులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, గిరిజన సంఘాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటిపేజి తరువాయి..) శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గిరిజన బాలబాలికల కోసం 13 ఆశ్రమ పాఠశాలలు, 9 గిరిజన వసతి గృహాలను ఐటిడిఎ, గిరిజన సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటిలో సరైన మౌళిక సదుపాయాలు కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. అదే విధంగా చెంచుగూడెంలలోని తల్లిదండ్రులు కూడా వారి పిల్లల విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని పాఠశాలలకు పంపాలన్నారు. చదువుతో పాటు వారికి నచ్చిన అంశాలపై దృష్టి సారించేలా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. తద్వారా వారి జీవితంలో ఇంకా ఉన్నత స్థాయికి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యావంతులైనప్పుడే తల్లిదండ్రులు వారికి వివాహం గురించి ఆలోచించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా చెంచుగూడంలోని గిరిజనులకు ఆరోగ్యపరమైన సహాయ సహకారాలు అందించేందుకు క్యాంపులు నిర్వహించి వారి పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందన్నారు. చెంచుగూడెంలలోని ఇళ్ళ నిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.లక్ష 80వేలు, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.లక్ష ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. పీఎం జన్మన్ ద్వారా 600 ఇళ్ళకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం గిరిజన సంఘాల నాయకులు ప్రపంచ ఆదివాసి దినోత్సవ విశిష్టతను వివరించడంతో పాటు వారి సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గిరిజన సంఘాల నాయకులను జిల్లా కలెక్టర్ శాలువా, మెమోంటోతో సత్కరించారు.

# ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు ఘనుడు



ప్రజలను మోసం గురించి తెలుపుతున్న వైసీపీ నాయకులు

**– వగరూరు తిమ్మాపురంలో చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ...**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజల్లో మోసం చేయడంలో సీఎం చంద్రబాబు నాయుడు మహా ఘనుడని వైసీపీ మండల కన్వీనర్ భీమిరెడ్డి, వైసీపీ మండల ఇంచార్జీ విశ్వనాథ్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మంత్రాలయం మండల పరిధిలోని తిమ్మాపురం, వగరూరు గ్రామాల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికెళ్ళి సంక్షేమ పథకాలు అందే లేదని అడిగారు. చాలామంది మహిళలు, వృద్ధులు అందలేదని తెలిపారు. పథకాలు చంద్రబాబు చేసిన మోసాల గురించి వివరించారు. అలాగే క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేసి వారు ఇచ్చిన వాగ్దానాలు, వారు చేసిన మోసం గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చకుండా ప్రజలను మోసగిస్తున్నారన్నారు. రైతులకు యూరియా సక్రమంగా పంపిణీ చేయడం లేదన్నారు. పాత పెన్షన్‌లోనే కోత విధించడం జరిగిందన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో అబద్దాలు మాటలు చెప్పి గద్దనెక్కడం ఆలవాటు అన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ముందుగా వగరూరు గ్రామ నాయకులు వైసీపీ మండల నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వీరభద్రరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కాంతరెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, తిమ్మాపురం సర్పంచర్ వీరారెడ్డి, ఎంపిటీసీ చిన్నాన్న, కొలేమాబాష, నాగిరెడ్డి, బీరప్ప, వీరనాగుడు, సయ్యద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతీ శిశుమందిర్‌లో ఘనంగా రాఖీపౌర్ణమి



ఒకరినొకరు రాఖీలు కట్టుకుంటున్న బాలికలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల నందు శనివారం రాఖీపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ప్రధానాచార్యులు డి.రామాంజినేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు, ఆచార్యులు నేను నీకు రక్షా...నీవు నాకు రక్ష...మన ఇద్దరం దేశానికి, ధర్మానికి రక్షా అని బాలబాలికల చేత రాఖీలు కట్టించారు. అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ ప్రజలకు చిన్నారుల చేత రాఖీ కట్టించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు వాసు, శీను, చిన్నారులు, బాలబాలికలు పాల్గొన్నారు.

## బెళగల్ రూటులో ప్రయాణం ఒక నరకం...

**పట్టించుకోని ప్రభుత్వాలు.!**



కంబదహాల్‌లో నీటి మాడుగుల మారిన ప్రధాన రహదారి

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ రూటులో ప్రయాణం ఒకనరకమని ప్రాణాలతో చెలగాటమని ప్రయాణికులు వాపోయారు.బెళగల్ మీదుగా కర్నూల్ వెళ్లే రూటులో ప్రధాన రహదారి పూర్తిగా అద్వానంగా పెద్ద మడుగులు ఏర్పడి ప్రయాణానికి తీవ్ర అంతరాయంగా మారింది.బెళగల్ మండల కేంద్రం,కంబదహాల్ గ్రామాల వద్ద పెద్ద పెద్ద మడుగులు ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నాయి.ప్రభుత్వాలు మారుతున్న,ప్రజాప్రతినిధులు మారుతున్న ఈ ప్రధాన రహదారి పరిస్థితి మాత్రం మారడంలేదు,నిత్యం మోకాలిలోతు నీటిలో వేల సంఖ్యలో వాహన దారులు పడుతూ ప్రాణాలతో ప్రయాణాలు చెస్తున్నారు.గడచినా ఐదేండ్లుగా ప్రతి సర్వ సభ్య సమావేశంలో ఆర్అండ్ బి అధికారులను సభ్యులు నిలదీస్తున్నప్పటికి రోడ్ల దుస్థితి మారడంలేదు,ప్రధాన రహదారి ఇలా ఉంటే గ్రామాల రోడ్లు మరి అద్వానం పట్టించుకొనే నాథుడు లేడు, గ్రామాలకు సరైన రహదారి లేక అభివృద్ధికి ఆమడ దూరం అయ్యాయి, సమయానికి, వైద్యుడు రాదు,సమ యానికి ఉద్యోగులు రారు ఇలా అన్ని రంగాలలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నదని అక్షర సత్యం, ఇప్పటికైనా బెళగల్ వయా ఎమ్మిగనూరు ప్రధాన రహదారినీ ఆధునికరించి ప్రజల, వాహనదారుల ప్రయాణాన్ని నరకం నుండి కాపాడాలని ఇటు ఆర్అండ్ బి అధికారులు,అటు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని ప్రధాన రహదారిని పునఃరికరించి చిత్తశుద్ధి చాటుకో వాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



సి.బెళగల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారి దుస్థితి

# బాబు సూరిటీ–మోసాలకు గ్యారంటీ

**కోసిగి మేజర్ న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ పరిపాలనలోకి రావడానికి బాబు సూరిటీ–చంద్రబాబు మోసం గ్యారంటీ అనే విధంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతుందని వైకాపా జిల్లా కార్యదర్శి మురళీరెడ్డి అన్నారు. శనివారం ముగులదొడ్డి, చిర్తనకల్లు గ్రామాలలో బాబు సూరిటీ–మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాయమాటలు చెప్పి కూటమి ప్రభుత్వం పరిపాలనలోకి రావడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి పథకాలు అందించకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంలేక వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నమ్మకంతో ప్రతి జిల్లాలోను పెద్దెత్తున ఘనస్వాగతం పలుకుతూ జగన్‌ని కలవడానికి ప్రజలు వస్తున్నారన్నారు. జగన్‌పై ఉన్న ప్రేమను చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఆపలేరని.. జనం మెచ్చిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని కూటమి ప్రభుత్వానికి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ముగులదొడ్డి వైకాపా నాయకులు సోమేష్, రమేష్ పాల్గొన్నారు.



మగులదొడ్డిలో ప్రచారం చేస్తున్న వైకాపా నాయకులు

# నామమాత్రంగా మండల సర్వ సభ్య సమావేశం

**– గైర్హాజరైన పలు శాఖల అధికారులు**



మాట్లాడుతున్న ఎంపీపీ కుసుమలత



అధికారులు గైర్హాజరు

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండల సర్వసభ్య సమావేశానికి పలు కీలక శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో వచ్చిన కొంత మంది అధికారులతోనే నామమాత్రంగా మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అబ్దుల్ అల్లం బాషా మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా, ఏపీఓ పుల్లయ్య, ఎంఈఓ నాగరాజు, వైద్యులు, గృహ నిర్మాణ శాఖలతో పాటు పలు శాఖల అధికారులు మాట్లాడారు. కీలకమైన అధికారులు రాకపోవడంతో కింది స్థాయి సిబ్బంది సమావేశానికి హాజరయ్యారు. దీంతో వచ్చిన అధికారులతోనే సమావేశాన్ని కొనసాగించారు. ఎన్నిసార్లు సమావేశంలో సమస్యలు పరిష్కరించాలన్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని గువ్వలకుంట్ల ఎంపీటీసీ సభ్యురాలు శ్రవంతి అధికారులను ప్రశ్నించారు. కొలనుభారతి క్షేత్రానికి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని సభ్యులు కోరారు. గ్రామాల్లో యూరియా కొరత వేధిస్తుందని రైతులకు సరఫరా చేయాలని పలువురు కోరారు. అందుకు స్పందించిన ఏఓ మండలానికి సరిపడు యూరియా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి విద్యుత్, పశు సంవర్ధక శాఖ, త్రాగునీటి, మైనర్ ఇరిగేషన్, రోడ్లు, భవనాల శాఖ, ఫారెస్ట్‌తో పాటు పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. అధికారులు గైర్హాజరు కావడంతో ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ విఆర్ఓలు అరకొరగానే హాజరయ్యారు. 3 నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి అధికారులు రాకపోతే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అల్లం బాషా మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలు త్వరలో పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈఓఆర్‌డి సుబ్బారావు, డిప్యూటి తహశీల్దార్ అరుణ, వైద్యులు మహమ్మద్ బేగ్, జబ్బీర్, ఐసిడి ఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలక వర్గం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ మార్కెట్ కమిటీకి 15మంది పాలకవర్గం ఏర్పాటు అవుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు నారాయణమూర్తి శనివారం తెలిపారు. చైర్మన్‌గా గొలుకొండ అజ్‌మత్ బీ, వైస్ చైర్మన్‌గా శేషగిరి శెట్టి, డైరెక్టర్లుగా కె లక్ష్మీబాయి, పోతురాజు చిన్నమ్మ, ఏసపోగు బజారి (జనసేన), దాసరి జయశ్రీ (బిజెపి), టి విజయుడు, పి హుసేనయ్య, ఇల్లూరు వెంకటేష్, బి చిన్నమ్మ, ఎ మారుతి శర్మ, కె సువార్తవమ్మ, పి పవన్ కుమార్ (జనసేన), వి లక్ష్మి, పి లలితమ్మలను ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఇందులో చైర్మన్, వైస్ చైర్మన్‌లతో పాటు 9మంది డైరెక్టర్లు తెలుగుదేశం పార్టీకి చెందిన వారు, ఇద్దరు జనసేన పార్టీకి చెందిన వారు, ఒకరు బిజెపి పార్టీకి చెందిన వారు డైరెక్టర్లుగా ఉన్నాయని తెలిపారు. ఈ కొత్త పాలక వర్గాన్ని కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు తెలిసింది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనంకు ప్రతి పూర్వ విద్యార్థి హాజరు కావాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కాల్వబుగ్గలో ఉన్న ఏపి గురుకుల పాఠశాలలో ఈ నెల 10న ఆదివారం నిర్వహించే సంయమ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 1993–94బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆద్వర్యంలో జరుపుతున్నామని ఈ కార్యక్రమానికి ప్రతి పూర్వ విద్యార్థి హాజరు కావాలని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు రాఘవేంద్ర శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత్ బాష, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియాలు ముఖ్యఅతిథులుగా హాజరవుతు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు, పాఠశాల పూర్వ విద్యార్థులు హాజరు కావాలన్నారు.

## తుంగభద్ర నది జలాలతో అంజినేయ స్వామికి ప్రత్యేక పూజలు



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని కంభళదహల్ గ్రామంలో స్థానిక అంజనేయస్వామి దేవాలయం పూజారి ఎంకప్ప స్వామి తోపాటు మరి కొందరు గ్రామ యువకులతో కలసి శనివారం తెల్లవారు జామున 2గంటలసమయంలో తుంగభద్ర నది జలాల కోసం పాదయాత్ర తో బయలుదేరివెళ్ళారు. అనంతరం అక్కడ నుంచి పవిత్ర నదిజలాలుతీసుకొని తిరిగి అదేరోజున 6గంటలకు స్వగ్రామానికి చేరుకునే సమయంలో అక్కడ ఉన్న గ్రామ పెద్దలు నది జలాల కోసం వెళ్లిన వారికి మేళతాళలతోను ఘన స్వాగతం పలికారు.అలాగే తుంగభద్ర నది నుండి తీసుకొచ్చినపవిత్ర జలాలుతో స్థానిక శ్రీ ఆంజనేయస్వామి దేవాల యంకు వెళ్లి అక్కడ స్వామి వారికి జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో నిపలు దేవాలయాలకు వెళ్లి అక్కడ దేవత మూర్థులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కంపాడు మునెప్ప.యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం | 10 ఆగస్టు 2025

# బీసిల ఆత్మగౌరవం కాపాడే ఏకైక పార్టీ టీడీపీనే..

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రంలో బీసిల ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కాపాడే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక్కటేననీ నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున అన్నారు. శనివారం స్థానిక ఆయన కార్యాలయం నందు మాట్లాడుతూ బీసిలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బీసిలకు రక్షణ చట్టం రూపకల్పనకు శ్రీకారం చుట్టిందని, ఈ చట్టం వెనుకబడిన తరగతులకు రక్షణ కవచంగా నిలుస్తుందని, జగన్ హయాంలో రాష్ట్రంలో బీసిల ఆస్తులకు, ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు. బీసి సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్ళలో రూ. 1.50లక్షల



మాట్లాడుతున్న నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున

కోట్లు కేటాయిస్తామని చంద్రబాబు హామిచ్చారని, ఈ ఐదు సంవత్సరాలలో ఆ నిధులు ఖర్చు చేస్తామని, కూటమి పాలనలో సబ్‌ప్లాన్ నిధులను బీసిల స్వయం ఉపాధికి తోడ్పాటు అందించే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జనాభా దమాష ప్రకారం కార్పోరేషన్ నిదులు కేటాయించే విధానాన్ని అమలు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం కులవృత్తులపై ఆధారపడిన వారికి ఆదరణ-3 పథకం పునరుద్దరించి 2025-2026 వార్షిక బడ్జెట్‌లో రూ.5,000 కోట్లు కేటాయించబోతుందని, చేతివృత్తుల వారికి భరోసా కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.

# సామాజిక స్పృహను కలిగించేవి పండుగలే

- దేవుడు-దేశము వేరు కాదు, దేశ సేవ దైవసేవయే
- తితిదే ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** దేవుడి సేవ..దేశ సేవ..వేరు కాదని..దైవ భక్తితో పాటు దేశభక్తిని..అలవరచుకోవాలని అందుకు అందరు కంకణ బద్దులు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆద్వర్యంలో శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని శ్రీ గోదా రంగనాథ స్వామి దేవస్థానం గోదాగోకులం నందు ఏర్పాటు చేసిన రక్షాబంధన్ కార్యక్రమంలోరక్షాబంధన్ సందేశాన్ని వివరించారు. దేశము సురక్షితంగా ఉంటే ధర్మము సుక్షితంగా ఉంటుందని, భక్తి భావన పెరుగుతుందని, ప్రజలలో సమైక్యత భావన నెలకొనుటకు పండుగలు ఎంతో దోహదపడతాయని తుమ్మేపల్లి శ్రీనివాసరావు అన్నారు. మన పూర్వీకులు నెలకొల్పిన ఆచారాలలో ఎంతో పరమార్థం దాగి ఉన్నదని తరిగొండ వెంగమాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు పసుపులేటి నీలిమ అన్నారు. టిటిడి ఇటువంటి కార్యక్రమాలు భక్తి భావనలు వ్యాప్తి చేయడం ఎంతో అవసరమని గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షురాలు మారం నాగరాజు గుప్తా అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ కర్నూలు



మాట్లాడుతున్న వక్తలు

గోదాగోకులంతో పాటు నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఈ రక్షాబంధన్ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదాగోకులం ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, తల్లం నాగ నారాయణ రావు, వేముల జనార్ధన్, వేదపండితులు, కృష్ణమాచార్యులు బృందం, ఇటిక్యాల పుల్లయ్య, నరహరి నాగభూషణం, లింగం వెంకట కృష్ణయ్య, సురేష్, కస్తూరి శేషయ్య, బాల సుధాకర్, సుదర్శన్ బాబు, మాకం శ్రీనివాసులు, సురేష్, పాలాది సుబ్రమణ్యం, భీమిశెట్టి ప్రకాష్, చిత్రాల వీరయ్యతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం భక్తులందరికి ప్రసాద వితరణ చేశారు.

# కంబగిరి స్వామికి శ్రవణా నక్షత్ర పూజలు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** శ్రావణమాసం శనివారం పౌర్ణమి శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైన శ్రవణా నక్షత్రం సందర్భంగా సుద్దమల్ల గ్రామంలో వెలిసిన కంబగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఘనంగా పూజలు నిర్వహించినట్లు అర్చకులు కమలేష్ శర్మ తెలిపారు. ఉదయం ప్రాతఃకాల పూజ, స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు చేసి పూలమాలలు పట్టువస్త్రాలతో అలంకరించారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం, కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారి బాలచెంచయ్య దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో సిసి కెమెరాలు పని చేయడం లేదని వాటిని మరమ్మత్తులు చేయించి వాడుకలోకి తీసుకు రావాలని కమిటి సభ్యులకు సూచించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. అనంతరం కమిటి సభ్యులు శాలువాలు, పూలమాలలతో ఈఓను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ధర్మకర్త సలిపెల నారాయణ రెడ్డి, సిబ్బంది గోపాల్, సుబ్బలక్ష్మమ్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే స్థానిక వేణుగోపాల ఆశ్రమంలో సామూహిక వరలక్ష్మి వత్రాన్ని ఏర్పాటు చేశారు. ఆర్.జంబులదిన్నె గ్రామంలో వెలిసిన అభయాంజనేయ స్వామి వారికి వడమాలతో పూజలు నిర్వహించినట్లు అర్చకులు లక్ష్మన్న స్వామి తెలిపారు.



కుంకుమార్చన చేస్తున్న భక్తులు



ఈఓను సన్మానిస్తున్న ఆలయ కమిటి

# కన్నుల పండుగా జ్యోతి మహోత్సవం

- ముగిసిన చౌడేశ్వరీదేవి ఉత్సవాలు



పూజలందుకుంటున్న చౌడేశ్వరీదేవి

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో శ్రీచౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవాలు శనివారం కన్నుల పండుగగా జరిగింది. శ్రీచౌడేశ్వరీదేవి ఉత్సవాలను సిద్దప్పపాళెంకు చెందిన చౌడేశ్వరీదేవి, కడాపాళెంకు చెందిన చౌడేశ్వరీదేవి దేవాలయాలలో చౌడేశ్వరీదేవి ఉత్సవాలను శుక్రవారం నుండి చేపట్టారు. శుక్రవారం తుంగభద్ర నది నుండి పవిత్రమైన నదీజలాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మ వారికి జలాభిషేకం చేపట్టారు. అలాగే శనివారం ఉదయం తెల్లవారుజామునుండి కుంకుమార్చన, కలశాభిషేకం, మహామంగళారతి వంటి పూజలను నిర్వహించి తమ ఇంటి నుండి జ్యోతి ఉత్సవాలతో, మేళతాళాలతో భక్తిపాటలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. అలాగే భక్తులు శూలాలతో గుచ్చుకొని భక్తిని చాటుకున్నారు. ఈ ఉత్సవాలు 3రోజులపాటు కొనసాగడంతో కన్నుల పండుగగా జరిగింది.



జ్యోతి ఉత్సవాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

# ఎల్‌కెఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న ఎల్ కె ఆర్ గ్లోబల్ స్కూల్లో ఇన్వెస్టిచర్ వేడుక శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ ప్రసాద్, స్కూల్ డైరెక్టర్ జె కళ్యాణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి పాఠశాలలో ఓటింగ్ జరిపి హెడ్ బాయ్ హెడ్ గర్ల్ జూనియర్ హెడ్ బాయ్ జూనియర్ హెడ్ గర్ల్ వివిధ రకాల హౌసెస్ కు లీడర్ ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులలో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం వారి సమగ్ర అభివృద్ధికి మరియు భవిష్యత్తు విజయానికి చాలా అవసరం అని అన్నారు. స్కూల్ డైరెక్టర్ జే కళ్యాణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యత విద్యార్థి దశ నుండి తెలియజేయడం,చిన్నప్పుడే రాజకీయాలపై అవగాహన వస్తే పెద్దయ్యాక ఒక మంచి నాయకుని ఎన్నుకునే అవకాశం ఉంటుందని అన్నారు. చదువుతోపాటు విద్యార్థి కు ఇతర విషయాలో అవగాహన కల్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం కేవలం కొన్ని పాత్రలకే కాకుండా వచ్చే సంవత్సరం నుండి సేఫ్టీ అధికారి నియమిస్తామని అలాగే ఈ సంవత్సరం కొత్తగా ఎన్విరాన్మెంట్ అధికారిని కూడా పాఠశాలకు నియమించామన్నారు. పాఠశాలలో ప్రిన్సిపాల్,టీచర్స్ తో పాటు విద్యార్థులు కూడా ముఖ్య పాత్ర పోషించి పాఠశాలను ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలని కళ్యాణ్ కుమార్ రెడ్డి అన్నారు. పిల్లలందరూ ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చోరీ కేసులో నలుగురు ముద్దాయిల అరెస్ట్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని హుస్సేన్ రెడ్డి వీధిలో ఈనెల 2 న జరిగిన చోరీ కేసులో ముద్దాయిలను అరెస్టు చేసినట్లు టౌన్ సి.ఐ యుగంధర్ తెలిపారు. టౌన్ పోలీస్ స్టేషన్ లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండల వ్యాపారం చేసుకుని జీవిస్తున్న సంజీవ రాయుడు అనే వ్యక్తి ఈనెల 2వ తేదీ శనివారం రాత్రి తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో పాటు చర్చిలో ప్రార్థన కోసం వెళ్లిన సమయంలో ముద్దాయిలు ఇంటి తాళాలు పగలగొట్టి రూ. 1,27,500 నగదు, మూడు తులాల బంగారు నగలను చోరీ చేసినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి టౌన్ ఎస్ఐ జయప్ప, పోలీస్ సిబ్బంది గట్టి నిఘా ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేవలం వారం రోజుల లోపే కేసును చేదించినట్లు ఆయన తెలిపారు. ముద్దాయిలు సంతోష్, విజయ భాస్కర్, నాగేంద్ర, వరలక్ష్మి అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ యుగంధర్ తెలిపారు. వారిని అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలను రిమాండ్కు పంపించినట్లు సీఐ యుగంధర్ వివరించారు. మీడియా సమావేశంలో ఎస్సై జయప్ప, సిబ్బంది పాల్గొన్నారు. చోరీ జరిగిన వారంలోపే కేసును ఛేదించిన సీఐ యుగంధర్, ఎస్సై జయప్ప, కానిస్టేబుల్ రఫీ, అక్బర్, హెూంగార్డు శేఖర్ లను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ అభినందించారు.



నిందితులను అదుపులోకి తీసుకున్న దృశ్యం

# గోనెగండ్ల ఎల్లెల్సీ కాలువలో నీటికి అడ్డంగా పెరిగి తీగపాదలు

- కోడుమూరు నీటి ప్రవాహం కు అడ్డుపడుతున్న తీగలు
పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు - తీగపొదలు తొలగించాలంటు రైతుల డిమాండ్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్లలోని తుంగభద్ర దిగువ కాలువ తీగ పొదలతో నిండి పోయింది. నీటి విడుదలు చేసే ముందు కాలువ లో ఉన్న వ్యర్థాలను తొలగించకుండా అధికార లు నీటిని విడుదల చేశారు. ఈ కారణంగా గోనెగండ్ల నుంచి కిందకు వెళ్లే నీటి ప్రవాహంకు తీగ పొదలు అడ్డు పడుతున్నాయి. దీంతో నీటి ప్రవాహం వేగం తగ్గి పోతుందని ఆయ కట్టు రైతులు వాపోతున్నారు. గోనెగండ్ల ఎల్లెల్సీ కాలువ బ్రిడ్జి దగ్గర కాలువ గట్లుకు ఇటు నుంచి ఆటు వైపు తీగపొదలు మందంగా వ్యాపించి ఉన్నాయి. ఈ కాలువ నుంచి కోడువ నూరు సెక్షన్కు నీరు విడుదల అవ్వడమే గాక గోనెగండ్ల సెక్షన్లోని ప్రాణకలదిన్నె కాలువ, ఎంఎల్ఎస్పి కాలువలకు నీటి విడుదల కావాల్సి ఉంటుంది. అలాగే అలువాల ఎస్ఎస్ ట్యాంక్ కు కూడా ఇక్కడి నుంచే నీటి అందించాల్సి ఉంది. గోనెగంఢ్ర సెక్షన్కు 150 క్యూసెక్కుల నీరు విడుదల కాగా అందులో 111 క్యూసెక్కుల నీరు జీడీపీ కి మళ్లించి 20 క్యూసెక క్కులను కోడుమూరుకు మిగిలిన 29 క్యూసెక్కులను గోనెగండ్ల కాలువలకు తాగునీటి పథకాలకు మళ్లిస్తున్నారు. అయితే తీగపొదల కారణంగా నీటి ప్రవాహం తగ్గుతుంది కావున అధికారులు స్పందించి కాలువలో పెరిగిన తీగలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.



# సత్యసాయిబాబా అవతరణ సీమకే గర్వకారణం

## – సత్యసాయిబాబా శతజయంతి వేడుకలు



పేద విద్యార్థినికి సైకిల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణంలోని మున్సిపల్ పార్క్‌లో ఉన్న ఆయుష్ యోగా సేవా సమితి నిర్వాహకులు ఆనంద్ ఆధ్వర్యంలో శ్రీసత్యసాయిబాబా జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీసత్యసాయి ధ్యానమండలి వ్యవస్థాపకులు భిక్షమయ్య, కేంద్ర ఆహార కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా మన రాయలసీమలో అవతరించడం మన అందరి అదృష్టం అన్నారు. ప్రపంచ దేశాలలో కూడా సత్యసాయి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

భక్తులు ఉన్నారంటే అది మనం గర్వించదగ్గ విషయం. భగవాన్ సత్యసాయిబాబా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం, అనంతపురం జిల్లాలో నీటి ఎద్దడితో ప్రజలు బాధపడుతుంటే ప్రభుత్వం కూడా చేపట్టలేని విధంగా గొప్పగా ఆ జిల్లా దాహార్తిని తీర్చడం సత్యసాయిబాబాకే చె ందుతుందన్నారు. సత్య సాయి అడుగుజాడల్లో ఆనంద్ నడుస్తూ యోగా సభ్యులు, పట్టణ ప్రజలు 100సంవత్సరాల సందర్భగా 100 సేవా కార్యక్రమాలు 100 భజనలు, 100సత్సంగాలు ఏర్పాటు చేయడమనేది సామాన్యమైన విషయం కాదన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వందరోజులు సేవా కార్యక్రమాలు చేపట్టడం లనేది సామాన్యమైన విషయం కాదన్నారు. ఇది యోగా సభ్యులకు వీలవుతుంది కాని ఇతరులు ఎవరు కూడా అన్ని రోజులు చేయలేరన్నారు. కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్ మాట్లాడుతూ ఒక పవిత్రమైన రక్షాబంధన్ నాడు ఒక విద్యావేత్త, ఒక ఆధ్యాత్మికవేత్త సన్నిధిలో ఆయుష్ యోగా కేంద్రంలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా జన్మదినం సందర్భంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. కండే ఆనంద్ మాట్లాడుతూ యోగా సభ్యులు దాతలు సమాజానికి ఒక ఉపయోగపడే విధంగా సేవలందిస్తున్నందుకు వారిని అభినందిస్తూ ఈరోజులు నలుగురు పేద విద్యార్థిని విద్యార్థుకు సైకిళ్లు, 5మందికి ఆర్థిక సాయం చేసిన కాంట్రాక్టర్ సుబ్బారెడ్డికి రైల్వే కాంట్రాక్టర్ మహేశ్వరనాయుడుకు కౌన్సిలర్ శ్యాసుందర్‌లాల్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పేద విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వసుమతి, ఆంజనేయులు, ధనుంజయవర్మ, శ్రీను, వెంకటేశ్వర్లు, సులోచన, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం సొసైటీ చైర్మన్‌గా వెంకటేశ్వరమ్మ



ఎమ్మెల్యేను సన్మానించిన టిడిపి నాయకులు శివారెడ్డి పవన్‌రెడ్డి

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండా పురం గ్రామ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా కుమ్మిత వెంకటేశ్వరమ్మను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రి య, టిడిపి నాయకులు భార్గవరామ్ నాయుడు టిడిపి యువనాయకుడు భూమా జగత్ విఖ్యత్ రెడ్డి ల ఆధ్వ ర్యంలో ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్బంగా కొండాపురం గ్రామ టిడిపి యువనాయకులు చవ్వా శివారెడ్డి, పైడెలా పవన్ రెడ్డి, నీటిసంఘము చైర్మన్ ఐరెడ్డి నాగలింగేశ్వర రెడ్డి లు సొసైటీ చైర్మన్ గా ఎంపికైన వెంకటేశ్వరమ్మమరియు ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ గా బాధ్యతలు తీసుకున్న అత్తరుబాషా లతో కలసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవరామ్ నాయుడుదంపతులను మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్బంగా టిడిపి నాయకులు చవ్వా శివారెడ్డి, పైడెలా పవన్ రెడ్డి లు మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవరామ్ నాయుడు భూమా జగత్ విఖ్యత్ రెడ్డి లు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని వారు అన్నారు భూమాఅంటే ఒక నమ్మకం, ధైర్యం ఒక భరోసా అని నమ్ముకున్న కార్యకర్తల కుభూ మా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటారని వారు అన్నారు చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు మరొ క్కసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలి పారు ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు చవ్వా శివారెడ్డి, పైడెలా పవన్ రెడ్డి నీటిసంఘము చైర్మన్ ఐరెడ్డి నాగలింగేశ్వర రెడ్డి, సొసైటీ చైర్మన్ కుమ్మతి వెంకటే శ్వరమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అత్తరుబాషా పాల్గొన్నారు

# యజ్ఞోపవీతం పరమపవిత్రం..



గాయత్రి హోమం చేస్తున్న భక్తులు

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :**శ్రావణమాస పౌర్ణ మి రోజున రాఖీ పౌర్ణమి వేడుకలను నంద్యాల పట్ట ణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీఅమ్మ స్పటిక లింగేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో గాయత్రి హోమాలను నిర్వాహకులు యోగానంద ఆధ్వర్యంలో నిర్వహించారు. నీకు నేను రక్షా...నువ్వు నాకు రక్ష...మనమందరం దేశా నికి రక్ష అంటూ ఒకరికొకరు రక్షాబంధనం కట్టుకుని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తారు. అన్నా చెల్లెళ్లు లేదా అక్కా తమ్ముళ్లు మధ్య ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టిని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. జంధ్యాల పౌర్ణమి రోజున పాత యజ్ఞోపవీతం తీసివేసి కొత్తది ధరించడం ఆనవాయితీగా వస్తోంది. లోకకళ్యాణం కోసం భక్తులు గాయత్రి హోమాలు చేశారు. ఈకార్యక్రమంలో గాంధీ, అనిల్, రఘునాథ్‌రెడ్డి, పుల్లారెడ్డి, యోగా సభ్యులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా నినాదంతోనే మనకు స్వాతంత్ర్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** క్విట్ ఇండియా నినాదంతోనే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాషా అభిప్రాయపడ్డారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 84వ క్విట్ ఇండియా దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి కార్యకర్తల సమావేశంలో కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. గాంధీజీ పిలుపు మేరకు ఆగస్టు 9న క్విట్ ఇండియా అంటూ లక్షలాదిమంది కాంగ్రెస్ శ్రేణులు, ప్రజల నినాదాలతో రోడ్లపైకి వచ్చారని అదే క్విట్ ఇండియా ఉద్యమంగా పేరుగాంచిందన్నారు.



కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సిటీ అధ్యక్షులు

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఐదేళ్లకే స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలియజేశారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి కొండారెడ్డి బురుజు వద్ద గల మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ముందు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కెకెసి సెల్ జిల్లా చైర్మన్ ఎజాస్ అహ్మద్, రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, లాజరస్, రేపల్లె ప్రతాప్, రాజేంద్ర ప్రసాద్, లోక రామయ్య, రంగస్వామి, షేక్ మహ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పల్లకీ ఉత్సవం

**చాగలమర్రి మేజర్ న్యూస్ :** మండలం లోని మూడురా ళ్ళపల్లె గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆల యంలో పల్లకి ఉత్సవం శనివారం అత్యంత వైభవంగా చేసారు.శ్రవణ నక్షత్రం సందర్భంగా ఆలయంలో గ్రామ స్థులు,వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఉభయ దాతలు పులి చిన్న ఓబులరెడ్డి,ప్రభావతి,చిన్న కొండారెడ్డి ,శ్రీకీర్తి, నరసింహరె డ్డి, మౌనిక దంపతులచే శ్రీ వెంక టేశ్వర స్వామీ కళ్యా ణోత్సవం అత్యంత కమనీయంగా ని ర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించా రు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు.కా ర్యక్రమంలో పులిపెద్ద ఓబులరెడ్డి,సుదర్సన్‌రెడ్డి ,గోపి నాథ్‌రెడ్డి, సాయిసుకేష్‌రెడ్డి,నరసింహారెడ్డి,మహేశ్వర రెడ్డి ,సహస్ర,వర్షణి,తదితరులు పాల్గొన్నారు.



పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# క్రీడాకారులకు ఉజ్వల భవిషత్‌ను అందించడం ఎమ్మెల్యే ధ్యేయం

- ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్
- ఖోఖో క్రీడాకారులను అభినందించిన రేడియం నూర్



ఖో ఖో క్రీడాకారులను అభినందిస్తున్న ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకర్గంలోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి సరైన ప్రోత్సాహాన్ని అందిస్తు క్రీడల్లో అత్యత్తుమ ప్రతిభ కనబరిచేలా కృషి చేసి వారికి ఉజ్వల భవిషత్‌ను అందించాలన్నదే శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ధ్యేయమని ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్ అన్నారు. ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర క్రీడా సాధికార సంస్థ నిర్వహించిన ఖోఖో జిల్లా పోటీలలో ఆత్మకూరు కెవికె స్టేడియం నుంచి 12 బాలికలు, 12 మంది బాలురు ఎంపిక కావడంతో స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షుల రేడియం నూర్, అధ్యక్షులు పస్పిల్ మున్నాలు క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా రేడియం నూర్‌మాట్లాడుతూ ఎన్టీఆర్ కెవికె స్టేడియంలో ఎక్కడలేని విధంగా 8 రకాల క్రీడలకు శిక్షణ ఇవ్వడం ఎమ్మెల్యే చొరవేనని, ప్రతి క్రీడాకారుడు ఆయన రుణపడి ఉండాలన్నారు. పేద కుటుంబాలకు చెందిన క్రీడాకారు లను ప్రోత్సహిస్తు అన్ని వేళలు అందుబాటులో ఉండి క్రీడల్లో రాణించేందుకు ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం ఎనలేనిదని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రానిస్తే విద్యార్థులు ఉజ్వల భవిషత్‌ను పొందుతారనే సంకల్పం తో క్రీడాకారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బుడ్డాకు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో ఎన్నికైన 24 మంది ఖోఖో క్రీడాకారులు ఈనెల 16వ తేదిన తిరుపతిలో జరిగే జోన్-4 ఖోఖో సెలక్షన్‌లో పాల్గొంటారని అన్నారు. ప్రతి క్రీడాకారుడు శ్రీశైలం నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరు పేరు ప్రతిష్టతలు నిలిపేలా ప్రతిభ చాటి బంగారు భవిషత్‌ను పొందాలన్నారు. అనంతరం క్రీడాకారులు ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు మహబూబ్, తైక్వాండో శిక్షకులు ఖాజా హుసేన్, సాదిక్, పాన్ మహ్మద్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎంశ్రీ స్కూల్స్ నిధులు సక్రమంగా ఉపయోగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ మస్తానయ్య

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** పిఎంశ్రీ స్కూల్స్‌కు విడుదలైన నిధులు సక్రమంగా ఉపయోగించాలని విద్యా శాఖ డైరెక్టర్ వి మస్తానయ్య అన్నారు. శనివారం నగరంలోని డిఈఓ కార్యాలయంలో డిఈఓ శామ్యూల్ పాల్ అధ్యక్షతన పిఎంశ్రీ స్కూల్స్ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మస్తానయ్య మాట్లాడుతూ పిఎం శ్రీ స్కూల్స్‌కు మరియు ప్రభుత్వ పాఠశాలలకు విడుదలైన నిధులను సక్రమమైన రీతిలో వినియోగించుకొని బిల్లులు సత్వరమే అప్‌లోడ్ చేయాలన్నారు. మండల విద్యాధికారులు తమ పర్యవేక్షణలు చేసి ప్రతి చోట విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించాలన్నారు. సమీక్ష సమావేశంలో ఈఈ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్స్, సెక్టోరల్ అధికారులతో ఆయన సంభాషించారు. మనం నిర్మించే స్కూల్ భవనాలు భావితరాలకు బంగారు బాట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. షేక్ రఫీ, డా. వై ధనరాజ్, ఆల్టర్నేటివ్ స్కూలింగ్ కోఆర్డినేటర్ సురేంద్ర బాపూజీ, జిసిడిఓ స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం | 10 ఆగస్టు 2025

# నాటు సారా దుష్ప్రభావాల పై అవగాహన



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవోదయం 2.0 కార్యక్రమం లో బాగం గా శనివారం నాడు కర్నూల్ అసిస్టెంట్ కమీషనర్ ఆర్. హనుమంతరావు , నంద్యాల డిపి ఈ ఓ రవికుమార్ ఆదేశల మేరకు నంద్యాల జిల్లా అవుకు మండలం కొండమనయునిపల్లి గ్రామం లో ఏడు బృందాలు గా పలు అనుమానితుల ఇళ్ళలో కార్డోన్ సెర్చ్ నిర్వహించగా నలుగురు పాత నేరస్తులు లను అదుపులోకి తీసుకోవడం జరిగింది మరియు గ్రామా సరిహద్దుల కొండగుట్టలలో దాడులు నిర్వహించగా మూడు బట్టిలను ద్వంసం చేసి ,16 00 లీటర్ల బెల్లపు ఊటని ద్వంసం చేసి 20 లీటర్ల నాటు సారాయిని స్వాదీనం చేసుకోవడం జరిగింది. మరియు ఒక ముద్దాయి అయిన మనిపటి రవి మీద కేసు నమోదు చేయడం జరిగింది. తదుపరి నాటు సారా దుష్ప్రబవల మీద అవగాహనా సదస్సు కొండమనయునిపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. పై దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐలు అయిన జయరాం నాయుడు,ఏ సి ఎన్ఫోర్స్మెంట్ టీం కర్నూల్ ,కృష్ణమూర్తి నంద్యాల ,వై సతీష్ బనగానపల్లె యస్ఐలు కమలాకర్, దౌలత్ ఖాన్ ,రమేష్ బాబు వారి వారి సిబ్బంది మరియు ఎస్. పి గస్పెషల్ పార్టీ టీం వారు పాల్గొనడం జరిగినాదని ఈ మేరకు నాటు సారా కు సంబంధించి ఎవరైనా సమాచారం 9440902589 ఇవ్వవలసింది గా వారిని కోరుతూ ,ఇచ్చిన వారి వివరములు గోప్యం గా ఉంచటం జరుగుతుంది అని తెలిపినారు

# నూతన ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఉన్న నల్లమల అడవి ప్రాంతంలో వెలిసిన ప్రముఖ క్షేత్రమైన ఓంకార సిద్దేశ్వర స్వామి పుణ్యక్షేత్రానికి సంబంధించి నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులను జారీ చేసినట్లు ఆలయ ఈవో నాగ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుణ్యక్షేత్రం ధర్మకర్తల నూతన సభ్యుల నియామకానికి సంబంధించి 11 మంది సభ్యులకు మించకుండా పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 27 వ తేదీ సాయంత్రం లోగా నంద్యాలలోని దేవదాయ శాఖ కార్యాలయానికి వ పంపుకోవాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ఓంకార పుణ్యక్షేత్రానికి సభ్యుల నియామకం జరగనున్నది. గత వైయస్సార్ ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణం జరగకపోవడంతో భక్తులు అనేక విధాలుగా ఇబ్బందులు పడ్డారు. బండి ఆత్మకూరు నుండి ఓంకారం వరకు ఉన్న 14 కిలోమీటర్ల రోడ్డు వేసేందుకు రెండుసార్లు పిలిచినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఈ విషయంలో సంబంధిత నాయకులు కూడా ప్రత్యేకంగా దృష్టి సారించలేకపోయారు. ఈ ఏడాది జరిగిన శివరాత్రి ఉత్సవాలకు కూడా భక్తులు ప్రయాణం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు అన్న విషయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఓంకార పుణ్యక్షేతానికి విచ్చేసిన సందర్భంగా పలువురు భక్తులు గ్రామ పెద్దలు రోడ్డు దుస్థితి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా కలెక్టర్ రోడ్డు మరమ్మతులకు నిధులు కేటాయించడం జరిగింది. దీంతో భక్తులు పుణ్యక్షేత్రానికి సందర్శించేందుకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా దైవదర్శనం చేసుకునే వీలు కలిగింది. ప్రస్తుతం కొత్త కమిటీ సభ్యుల నియామకంలో నైనా పుణ్యక్షేత్రంలో సరైన సౌకర్యాలు ఏర్పాడే అవకాశం ఉంటుందని భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులను నియామకంలో అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రత్యేకమైన దృష్టి సారించి సరియైన వ్యక్తులను సభ్యులుగా నియమించాలని ప్రజలు కోరుతూ ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కర్నూలు కల్చరల్, మేజర్న్యూస్ :** 2006బ్యాచ్‌కి చెందిన ఇంటర్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాలలో శనివారం ఉదయం 11గంటలకు ప్రారంభమై సాయంత్రం 4గంటల వరకు సాగింది. ఈ సమ్మేళనంలో అప్పటి అధ్యాపకులు పత్తి ఓబులయ్య, పి దస్తగిరి, బ్యాంకింగ్ జెఆర్ గిడ్డి మద్దిలేటి రెడ్డి, సుధాకర్, బాల శౌరి నాగన్న, అప్పటి కరస్పాండెంట్ పికె జోష్‌లను శాలువా, పూలమాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు రసూల్ బాషా, చాంద్ బాషా, మారేష్ తదితరులు మాట్లాడుతూ అప్పటి గురువులను సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సెయింట్ మేరీస్ జూనియర్ కళాశాల రోమన్ క్యాథలిక్



అధ్యాపకులను సత్కరించిన పూర్వ విద్యార్థులు

మేనేజ్‌మెంట్‌లో క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో అలనాటి విద్యార్థులు చిన్నస్వామి, నాగశివుడు, లక్ష్మన్న, నాగ శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక మహాలక్ష్మీ హోమాలు

**మహానంది, మేజర్న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లి ఆర్ఎస్ గ్రామంలోని నవగ్రహముల దేవాలయం వద్ద సామూహిక మహాలక్ష్మి హోమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు కనుమర్లపూడి మస్తాన్ రావు ఆధ్వర్యంలో పలు గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులచే శనివారం ఈ హోమాలను నిర్వహించారు. శ్రావణమాసాన్ని పురస్కరించుకుని దంపతుల చేత వేద పండితుల వేద మంత్రాలతో



హోమక్రతువులను నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ముందుగా నవగ్రహ దేవాలయములో వెలిసిన మరకత లింగేశ్వర స్వామికి విశేష ద్రవ్య అభిషేకార్చన పూజలు నిర్వహించారు.

# ప్రాఫిట్ షూ కంపెనీ షోరూమ్‌ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల అర్బన్, మేజర్న్యూస్ :** నంద్యాల పట్టణంలోని సిపి కాంప్లెక్స్ పక్కన ఏర్పాటు చేసిన నూతన ప్రాఫిట్ షూ కంపెనీ షోరూమ్‌ను టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన ప్రీమియం బ్రాండ్లకు చెందిన ఫుట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డా.రామకృష్ణా రెడ్డి, టీడీపీ నాయకులు కామినేని మల్లికార్జున, అఫ్జల్ బాషా, సర్దార్, షోరూమ్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి దినోత్సవం

**వెలుగోడు, మేజర్న్యూస్ :** స్థానిక పట్టణంలోని చెంచు కాలనీలో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ఆదివాసి దినోత్సవం సందర్భంగా చెంచు మహిళా అధ్యక్షురాలు హుస్సేనమ్మ ఆధ్వర్యంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ ఖలీలుల్లా ఖాన్, జనసేన నాయకులు షాలుబాషాలు పాల్గొని ఆదివాసులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సీనియర్ నాయకులు హిదాయత్ అలీఖాన్, బూత్ ఇన్‌చార్జ్ ఆసిస్, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.





కేక్ కట్ చేస్తున్న దృశ్యం

# మద్యం సేవించి వాహనాలను నడిపితే చర్యలు తప్పవు - సిఐ



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవని సిఐ గంగాధర్ పేర్కొన్నారు. శనివారం ఆస్పరి పట్టణంలోని సమీప రహదారిలో పలువురు వాహనదారులకు బ్రీతింగ్ ఆనలైజర్ ద్వారా శ్వాస పరీక్షలు నిర్వహించా రు. ఈ సందర్భంగా వాహనదారు లను ద్దేశించి ఇన్స్‌పెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ, వాహనచోదకులు మద్యం సేవించి వాహనాలను నడిపినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవని, కోర్టుకెళ్లాలన్నారు. ఇకపై ప్రతి రోజు రోడ్డుపైన ఇలాంటి శ్వాస పరీక్షలు నిర్వహిస్తామని, దొరికిన వారిని చట్టరీత్యా శిక్షిస్తామన్నారు. ప్రయాణీకులను వారి గమ్యాస్థానాలకు చేరాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. ఆస్పరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అలంకారప్రియుడు శ్రీనివాసుడు



**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవం, భక్తుల కోరికలు తీరే కొంగు బంగారు వైకుంఠవాసుడు శ్రీనివాసుడి జన్మదినం పురస్కరించుకుని పట్టణంలోని సంజీవనగర్ కోదండ రామాలయం ఆవరణంలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రత్యేక దివ్యఅలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో స్వామివారికి యాలకులతో ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రావణ మాసం, పౌర్ణమి, శ్రవణా నక్షత్రం చాలా అద్భు తమైన పర్వదినం రావడం చాలా విశేషమని నిర్వాహకులు తెలిపా రు. స్వామివారి దివ్య మంగళ నీరాజనం దర్శనం చేసుకుని భక్తులు తరించాలని తెలిపారు. సాయంత్రం విశేష దీపాలంకరణలో స్వామి వారు దేదీప్యమానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.

# మూగుమానగుందిలో అంజినేయస్వామికి ప్రత్యేక పూజలు

**హొళగుంద, మేజర్ న్యూస్:** మండల పరిధి లోని ముగుమానగుంది గ్రామంలో ఆంజనే యస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.శ్రావణ మాసం సందర్భంగా మూడవ శనివారం స్వా మివారికి విశేషాలు పంచామృత అభిషేకం సింధూర అర్చన మరియు బిల్వ అర్చన పూ జా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మూడవ శనివారం శ్రావణమా సంలో వచ్చిన భక్తులకుఅన్నదాన కార్యక్రమ ం నిర్వహించడం జరుగుతుంది.మరియు సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో పూజారి మహేష్ .హనుమంతు .అంగడి వీరేశప్ప.దాసరి వెంకటేష్ . టిడిపి నాయకుడు సురేష్.గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరీ అమ్మవారికి వెండి శ్రీ చక్రం అందజేసిన భక్తులు

**బిపిఎల్ రూరల్ మేజర్ న్యూస్ :** బనగానపల్లి మండల పరిధిలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు బెంగళూర్ వాస్తవ్యులు ఎస్. పి రావు వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి 1 కేజీ విలువ గల వెండి శ్రీచక్రం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎన్. శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు. దాదాపుగా వీటి విలువ సుమారు 1,17,800/- రూపాయలు ఉండవచ్చునని తెలిపారు దాతలను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



వెండి శ్రీ చక్రం అందజేస్తున్న దృశ్యం

# రోడ్డు భద్రత పైఅవగాహన కల్పించిన ఎస్ఐ

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పోలీసు స్టేషన్ పరిధిలోని మేకడోనా గ్రామ క్రాస్ రోడ్డు వద్ద శనివారం మోటార్ బైకులపై వెళ్లే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. అలాగే మద్యం సేవించి వాహనాలను నడపరాదని మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలియజేశారు. అలాగే ఆటోలలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోరాదని ఆటో డ్రైవర్లకు తెలియజేయడమైనది.



# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**- జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్న్యూస్ :** రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ప్రతి శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందన్నారు. మైనర్లు వాహనాలు నడుపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారని పేర్కొన్నారు.

# మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికుల డిమాండ్లను అమలు పరచడంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడి వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని సిపిఐ తాలూకా కార్యదర్శి టి. ప్రతాప్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్మికలతో కలిసి ఎఐటియుసి రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద టూల్స్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ సమ్మె సమయంలో మున్సిపల్ కార్మికులకు వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేస్తామని చెప్పడం జరిగిందని, అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క డిమాండ్‌ను కూడా ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్ల అమలు పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడి వారి డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికుల డిమాండ్లను అమలు చేయకపోతే కార్మికుల తరుపున పోరాటలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు చాంద్‌బాష, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బీసన్న, నాగరాజు, రాజీవ్, రాజు, చిన్న న ందయ్య, రామకృష్ణ, నరసింహుడు, దొరస్వామి, రూతమ్మ, దానమయ్య, శేఖర్, హేమంత్, నాగన్న , తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఆంజనేయస్వామికి పూజలు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని పుట్టుకల మర్రిగ్రామంలో ఆంజనేయ స్వామికి వైభవంగా పూజలు నిర్వహించారు. శ్రావణ మూడవ శనివారం పురస్కరించుకొని పరువు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ఆకుపూజ, పంచామృతాభిషేకం, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం బాణసంచ పేలుస్తూ, తప్పులు, బాజా భజం త్రీలతో గ్రామస్థులు కి.మీ., దూరంలో ఉన్న ఆంజనేయస్వామి పాదాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, చంద్రరెడ్డి, చిన్న ఆంజనేయ, కురువ నరసప్ప భీమన్న, హనుమంతురెడ్డితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పల్లకిలో స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

## హీరో మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** హీరో మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా 15 వార్డ్ టీడీపీ ఇంచార్జ్ యు.ఎబినేజర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లో అన్నదానం నిర్వహించారు. హాస్పిటల్ ఆవరణంలో 15 వార్డు ఇన్చార్జి యు.ఎబినేజర్ ఆధ్వర్యంలో మహేష్ బాబు 50వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ముందుగా సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పలుసేవా కార్యక్రమాల్లో పాల్గొని తదుపరి నంద్యాల గవర్నమెంట్ హాస్పిటల్ ఆవరణంలో రోగులకు, వృద్ధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండస్ట్రీలో గ్లామర్, గ్రేస్, పెర్ఫార్మెన్స్ అన్నింటినీ కలగలిపిన హీరో ఎవరైనా ఉన్నారు అంటే అది కచ్చితంగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఒక్కడే. చిన్నతనం నుండే చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఆయన సినీ ప్రయాణం ఈరోజు వరకు ఒక సూపర్ స్టార్ గానే కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో 15 వార్డు ఇన్చార్జి యు.ఎబినేజర్, టౌన్ వైడ్ ప్రెసిడెంట్ ఈపూరి రాజశేఖర్, షేక్ షా కరిముల్లా రాయచూర్ శీను భవనాసికిరణ్ శేఖర్ మధు నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రక్తసంబంధం సినిమా ప్రదర్శన

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని టీజీవి కళాక్షేత్రంలో నేడు ఆదివారం సాయంత్రం 6గంటలకు రక్తసంబంధం సినిమా ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు పత్తి ఓబులయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్న,చెల్లెళ్ల అనుబంధం వివరించే ఈ సినిమాను రాఖీ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఎన్‌టిఆర్, సావిత్రి అన్నా చెల్లెలుగా నటించిన ఏకైక సినిమా ప్రదర్శనకు ఉచితంగా ఉంటుందని తెలిపారు.

## కూటమి ప్రభుత్వం శాంతిభద్రతలకు పెద్ద పీట

**-సిఐని కలిసిన మండల నాయకులు**



**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి పోలీస్‌స్టేషన్ నందు నూతనంగా బదిలీ మీద ఆస్పరికి వచ్చిన సిఐ గంగాధర్ మర్యాదపూర్వకంగా మాజీ ఎంపిపి కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు కలిసి సన్మానించి శాంతిభద్రతల గురించి చర్చించారు. శుక్రవారం టీడీపీ నాయకులు మాట్లాడుతూ, కూటమిప్రభుత్వం శాంతిభద్రతలకు పెద్ద పీట వేస్తుందన్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ, అందరూ కలిసి మెలిసి ఐక్యతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, ముత్తుకూరు మల్లికార్జున, ములుగుందం నర్సిరెడ్డి, టీడీపీయూత్ కన్వీనర్ రఘు యాదవ్, నాయకులు సుదర్శన్, గోవిందు, రాజశేఖర్ ఆచారి, ఎ.డి శ్రీను, శేషిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలు




**డోన్, మేజర్‌న్యూస్:** సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలను అభిమాన సంఘం నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు. మహేష్‌బాబు 50వ పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం పట్టణంలో సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఫ్యాన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అభిమానులు కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డి.జమాల్‌వలి, కార్యదర్శి కె.ఖాదర్, ఎస్.గౌస్‌భాషా, హర్షద్, ఆర్‌ఆర్.నాయుడు, వి.చిరంజీవి, ఎస్.ఆరీఫ్, హుస్సేన్‌బాబు, అభిమానులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని ఆంజనేయస్వామికి పూజలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** వర్షాలు బాగా కురవాలని, పంటలు పండి రైతులు ఆనందంగా ఉండాలని కోరుతూ మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామ రైతులు, ప్రజలు శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం స్వామి వారి చిత్రపటాన్ని గ్రామ పురవీధుల గుండా తిరుగుతూ రైతులు, ప్రజలు గ్రామోత్సవం నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రీ ఆంజనేయస్వామి చిత్రపటాన్ని వర్షాలు బాగా కురవాలనీ కోరుకుంటూ గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ గ్రామోత్సవానికి గ్రామ పెద్దలు, ప్రజలు, చిన్నారులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



గ్రామోత్సవంలో పాల్గొన్న గ్రామపెద్దలు, రైతులు, ప్రజలు, మహిళలు

## అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ గౌస్ దేశాయ్ అన్నారు. సిపిఎం చేపట్టిన పాఠశాలల పర్యటనలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, మండల కార్యదర్శి బి నాగన్నలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత లోపించకుండా పకడ్బందీగా నిర్మాణాలు చేపట్టాలని, విద్యార్థులకు సరిపడ గదులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు పనులు జరుగుతున్నాయని వాటిని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శ్రీధర్, మధుసూదన్, మల్లేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

## చిన్నకంబలూరులో రాత్రి బస, పల్లె నిద్ర కార్యక్రమం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ డిఎస్పీ ప్రమోద్ సూచనలతో సబ్ డివిజన్ పోలీసు అధికారులు ఆయా సమస్యాత్మక గ్రామాల్లో రాత్రి బస, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రుద్రవరం పోలీసు స్టేషన్ పరిధిలోని చిన్నకంబలూరు గ్రామంలో రుద్రవరం ఎస్సై ఆధ్వర్యంలో రాత్రి బస, పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి గ్రామ పరిస్థితులపై ఆరాతీశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే అఘాయిత్యాలు, రోడ్డు ప్రమాదాలు, బాలబాలికలపై జరిగే నేరాలపై, శక్తి యాప్‌పై, తదితర వాటిపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాల బారిన పడకూడదని అవగాహన కల్పించారు. శాంతి భద్రతల రక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



రాత్రి బస, పల్లె నిద్ర కార్యక్రమంలో పోలీసులు

## పోలీస్ వెల్ఫేర్ ఆసుపత్రి ప్రారంభించిన ఎస్పీ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమం కొరకు నంద్యాల పట్టణ కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయం వద్దనున్న ప్రత్యేక భవనంలో పోలీస్ వెల్ఫేర్ ఆసుపత్రిని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ వెల్ఫేర్ ఆసుపత్రి పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణతో పాటు బిపి, షుగర్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం, ప్రత్యేక వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా పోలీసులు, వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలు సులభంగా పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మందా జావళి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డా.సాయి శ్వేత, ఇన్‌స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతా



ఫోటో రైటప్: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాను
- సిసి రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ
- త్వరలో నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్: ఆళ్లగడ్డ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు. శనివారం ఆమె తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు మరిన్ని పథకాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను అభివృద్ధి బాటలో తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కాకుండా ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాల్లో సిసి రోడ్లను, అప్రోచ్ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఇంటర్నల్ రోడ్లు, సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఉపాధి హామీ నిధుల కింద 17.5 కోట్లతో ఆధునికరించడం జరిగిందన్నారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ కింద 18.9 కోట్లతో బీటీ రోడ్లకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. కొన్ని రోడ్లు పూర్తి కాగా మరికొన్ని పూర్తయ్యే దశలో ఉన్నాయన్నారు. ఉపాధి హామీ కింద మరో 13 కోట్లతో రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఏ గ్రామంలో కూడా రోడ్డు లేకుండా ఉండకూడదని అలాగే తండాలలో కూడా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. 39 కోట్లతో బీటీ రోడ్లకు ప్రతిపాదనలు పంపామని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. రోడ్లు భవనాల శాఖలో ఒక సంవత్సరంలోనే 84 కోట్లు ఖర్చుపెట్టి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అలాగే 180 కోట్లతో మరికొన్ని రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 3.25 కోట్ల నిధులను మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆళ్లగడ్డకు వచ్చిన సందర్భంగా మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 2 కోట్లతో సిసి రోడ్లకు భూమి పూజ చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఇక్కడే ఉపాధి పొందిన వారి ద్వారా మరిన్ని ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. కేసీ, తెలుగు గంగ ప్రధాన కాలువల్లో పేరుకొని పోయిన వేస్ట్ ను 12 కోట్లతో శుభ్రం చేయించడం జరిగిందన్నారు. అసెంబ్లీ, ఐఏబి, జిల్లా పరిషత్ సమావేశాల్లో రైతుల సమస్యలపై తాను ప్రస్తావించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం సాగునీటి విషయంలో నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. ప్రతి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే తన ధ్యేయమన్నారు. శిల్పా వెంచర్ విషయము త్వరలోనే కొలిక్కి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లామన్నారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామన్నారు. ఆసుపత్రిలో డాక్టర్ల కొరతను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. మున్సిపాలిటీలో పార్కులను అన్ని హంగులతో తీర్చిదిద్దుతామన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని వైకాపా నాయకులు చెప్పరని, జరగని అవినీతి గురించి, జరగని అన్యాయం గురించి ప్రచారం చేస్తారన్నారు. భూమా కుటుంబం పై ప్రజలు పెట్టుకున్నా నమ్మకాన్ని వమ్ము చేయమని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే అఖిలప్రియ ధీమా వ్యక్తం చేశారు.

# కేంద్ర సాయుధ బలగాల కవాతు ర్యాలీ



కవాతు ర్యాలీ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు, పోలీసులు

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు మేము న్నామనే భరోసా కల్పించేందుకు, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కేంద్ర సాయుధ బలగాలు, కర్నూలు పట్టణ పోలీసులు కలిసి కవాతు నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ నుండి రాజ్‌విహార్, కిడ్స్ వరల్డ్, పూల బజారు, గాంధీ చౌక్, మింఛిన్ బజార్, కాంగ్రెస్ కార్యాలయం మీదుగా కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పేందుకు, ప్రజలకు ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే తక్షణ సాయం అందిస్తామని, రానున్న వినాయకచవితి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ ర్యాలీలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండెంట్ విజయ్ కుమార్ వర్మ, అసిస్టెంట్ కమాండెంట్ పాపారావు కీర్తి, ఇన్‌స్పెక్టర్లు బి రాజు, భారతి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజా రావు, శేషయ్య, మన్సూరుద్దీన్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు రోజుల క్రితం చనిపోయిన చిరుత ?



పొదల్లో పడి ఉన్న చిరుత కళేబరం

డోన్‌రూరల్, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బొంతిరాళ్ళ గ్రామ శివారులో చిరుతపులి కళేబరం కలకలం రేపింది. శనివారం గ్రామ శివారులో ఉన్న అడవిలోకి వెళ్లిన గొర్రెల కాపరులు చెట్ల పొదల్లో చిరుత కలేబరాన్ని గుర్తించారు. ఈ చిరుత 3 రోజుల క్రితమే చనిపోయినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అడవిలో మరెన్ని చిరుతలు ఉన్నాయో అన్న భయాన్ని గ్రామస్తులు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు

- మూడేళ్ల తరువాత జీడీపీకి వరద నీరు
- వరద నీటితో జీడీపీ కళకళ
- జీడీపీలో 1.85 టీఎంసీ నీరు



జీడీపీకి చేరుతున్న వరద నీరు

గోనెగండ్ల,మేజర్ న్యూస్: గాజులదిన్నె ప్రాజెక్టు కు గత రెండురోజులుగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో జీడీపీ వరద నీటితో కళకళ లాడుతుంది. ప్రస్తుతం జీడీపీలో 1.85 టీఎంసీ ల నీరు వచ్చి చేరింది. గత రెండు రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా జీడీపీకి వదర నీరు వచ్చి చేరిందని జీడీపీ అధికారులు తెలుపుతున్నారు. 2022 నుంచి జీడీపీకి వదరనీరు వచ్చి చేరలేదు. 2025 లో అనగా మూడేళ్ల తరువాత వరద నీరు వచ్చి చేరుతుండటంతో జీడీపీకి నూతన కళవచ్చింది. గత రెండు రోజులుగా దాదాపు రోజుకు 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరినట్లు తెలుస్తుంది. శుక్రవారం, శనివారం తెల్లవారుజామున మద్దికేర, ఆస్పరి, తుగ్గలి పత్తికొండ తదితర ప్రాంతాలలో కురిసిన వర్షం కారణంగా జీడీపీ కి వరద నీరు వచ్చి చేరుతుంది. శనివారం ఉదయం నుంచి హంద్రీనది ఉధృతంగా ప్రవేహిస్తుంది. నీరు అంతా జీడీపీలోకి చేరుతుంది. దీంతో వచ్చే రబీలో జీడీపీ కింది ఆయకట్టు భూములకు నీరు విడుదల పై రైతులలో ఆశలు పెరిగాయి. గత మూడేళ్లుగా జీడీపీలోకి వరద నీరు వచ్చి చేరలేదు. అయితే ఈ ఏడాది జీడీపీలోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# దేశ భవిష్యత్తు కోసం యువత పోరాడాలి

**– యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్ నాయుడు**



కేక్‌కట్ చేస్తున్న జిల్లా అధ్యక్షులు మహేందర్ నాయుడు

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ : యువత దేశాభివృద్ధిలో భాగంగా కావాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్ నాయుడు పిలుపునిచ్చారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మహేందర్ నాయుడు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ యువతకు ఒక వేదికగా నిలిచి వారి గళాన్ని వినిపిస్తోందన్నారు. యువత చదువుతో పాటు సామాజిక స్పృహను కూడా పెంచుకోవాలన్నారు. తదనంతరం పార్టీకి, ప్రజలకు సేవ చేయడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ జిలాని బాషా, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎన్నీ బజారన్న, ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ, కెకెసి సెల్ జిల్లా చైర్మన్ ఖాజా హుస్సేన్, ఎజాస్ అహ్మద్ తదితరులున్నారు.

# బిసి ఎమ్మెల్యే పార్థసారథిపై ఆరోపణలు ఖండిస్తున్నాం

**– బహుజన ప్రజా సంఘాల ప్రతినిధులు**

కర్నూలు, మేజర్‌న్యూస్ : బిసి ఎమ్మెల్యే పార్థసారథిపై ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సూర్య కుమార్, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వేంపేట రాంబాబు, జిల్లా ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కాటము ఏసులు అన్నారు. శనివారం నగరంలోని బిక్యాంపు సమీపంలో గల బిసి భవన్ నందు వివిధ బహుజన ప్రజాసంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సూర్య కుమార్ మాట్లాడుతూ ఆదోని అసెంబ్లీ నియోజకవర్గంలో ధణాపురం గ్రామంలో జరిగిన సంఘటనను కొన్ని దళిత సంఘాలు పనిగట్టుకొని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిపై అలాగే గుడిసె కృష్ణమ్మపై తప్పుడు ప్రచారం చేయడం దారుణమన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేంపేట రాంబాబు మాట్లాడుతూ కొన్ని సంఘాలు వారి స్వార్థం కోసం వారి స్వప్రయోజనాల కోసం బిసి బిడ్డ అయిన ఎమ్మెల్యేపై ఇలాంటి ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదన్నారు. జిల్లా ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కాటము ఏసు మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని దళిత సంఘాలు బహుజన నాయకుడు పార్థసారథిపై తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. ఏదైనా సరే ప్రజాస్వామ్య బద్ధంగా నీతి నిజాయితీగా సంఘాలు పనిచేయాలని అవసరమైతే దళిత, బహుజన, ప్రజాసంఘాలు, కుల సంఘాలు ఒక నిజ్ధారణ కమిటీగా ఆ గ్రామానికి వెళ్లి పరిశీలిద్దామని అన్నారు. అంతేకాని మనకు కలిసి వచ్చే బిసిలపై ఈవిధంగా తప్పుడు ఆరోపణలు చేసి వాళ్లను కించపరచడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఈశ్వర్, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీవి కళాక్షేత్రం అధ్యక్షునికి అభినందనలు

కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ : సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, జిల్లా అధ్యక్షులు ఆవుల చక్రపాణి యాదవ్‌లు టీజీవి కళాక్షేత్రం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పత్తి ఓబులయ్యను శనివారం ఉదయం ఆయన కార్యాలయంలో కలిసి అభినందించారు. నాటక సాహితీ రంగాలకు మరిన్ని సేవలు అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా పత్తి ఓబులయ్యను శాలువా, పూలమాలతో సత్కరించారు.



పత్తి ఓబులయ్యను సత్కరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు

# మద్యం కేసులో మాజీ ఆర్మీ అధికారి అరెస్టు



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లతో ఎక్సైజ్ అధికారులు

కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ : ఆర్మీ మద్యం కేసులో మాజీ ఆర్మీ అధికారి నాగేశ్వరరావు అరెస్టు అయిన సంఘటన శనివారం నగరంలోచోటు చేసుకుంది. ఎక్సైజ్ సిఐ చంద్రహాస్ తెలిపిన వివరాల మేరకు నగర శివారులోని తిరుమల గిరి టౌన్ షిప్‌లో నివాసముంటున్న మాజీ ఆర్మీ అధికారి నాగేశ్వర రావు ఆర్మీ మద్యం బాటిళ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నాడన్న సమాచారంతో శుక్రవారం సాయంత్రం ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది దాడి చేసి అతని వద్దనుండి విలువైన 53 ఆర్మీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గత కొంత కాలంగా బెంగళూరు ఆర్మీ క్యాంటీన్ నుండి ఆర్మడు పేరా మిలిటరీ ఫోర్సెస్ ఆర్మీ పర్సనల్‌కు మాత్రమే అమ్మవలసిన బాటిళ్లను నాగేశ్వరరావు అక్కడి నుండి తీసుకొచ్చి కర్నూలులో అధిక ధరలకు విక్రయిస్తుండటంతో అక్రమ మద్యం కేసు కింద ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఆయన వద్దనున్న 18 దేవర్స్ విస్కీ, బ్లాక్ డాగ్ గోల్డ్ 12, బ్లాక్ డాగ్ 12, రాక్ఫోర్డ్ 11, మొత్తం 53బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఈఎస్‌టిఎఫ్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐలు రెహెనా బేగం, ఇందిరాకరణ్, సిబ్బంది రామలింగ, చంద్రపాల్, మధుకిశోర్, రాణి, బషీర్, లాలప్ప తదితరులు వున్నారు.